

మాతృమూర్తి నుంచి ఆశీర్వాదం అందుకుంటున్న రేగా

# అమ్మా.. దీవించు..!

## తల్లి ఆశీర్వాదం తీసుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు

కరకగూడెం, నవంబర్ 9ః ఈ లోకంలో అమ్మను మించిన దైవం లేదంటారు పెద్దలు. కన్న తల్లి దీవెనలు అందుకుంటే.. ముక్కోటి దేవ దేవతలు దీవించినట్టే..! ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు గురువారం మణుగూరులో నామినేషన్ వేశారు. అంతకు ముందుగా, తన స్వగ్రామం కరకగూడెం మండలంలోని కుర్నవల్లి గ్రామం వెళ్లారు. అక్కడ తన తల్లి రేగా నర్సమ్మ నుంచి అశీర్వాదం అందుకున్నారు. ''బిడ్డా.. నువ్వు నమ్ముకున్న ప్రజలంతా నీతోనే ఉంటారు, నీకే ఓటేస్తారు, నిన్నే గెలిపిస్తారు. విజయం సాధించి రారా..!''అంటూ ఆశీర్వదించారు. అక్కడి నుం బయల్దేరి, వివిధ ఆలయాల్లో రేగా కాంతారావు పూజలు చేశారు. ఆ తర్వాత, నామినేషన్ వేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మణుగూరు బయల్దేరారు.

## వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న గణేష్ నాయక్, సిబ్బంది

ఆళ్ళపల్లి, నవంబర్ 9ః మండలంలోని అనంతోగు, రాయిపాడు గ్రామాల్లో ఆళ్ళపల్లి, గుండాల ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం ఇన్‌చార్జ్ గణేష్ నాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం వాహనాలను తనిఖీ చేశారు. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది నామినేషన్లు దాఖలు

మణుగూరు టౌన్, నవంబర్ 9: పినపాక అసెంబ్లీ స్థానానికి గురువారం ఒక్కరోజే ఎనిమిది నామినేషన్లు దాఖలయ్యాయి. బీఆర్ఎస్ నుంచి రేగా కాంతారావు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. కాంగ్రెస్ నుంచి పాయం వెంకటేశ్వర్లు రెండవ సెట్ నామినేషన్ ఇచ్చారు. బీజేపీ నుంచి పొడియం బాలరాజు, బీఎస్పీ నుంచి వజ్జా శ్యామ్, స్వతంత్ర అభ్యర్థులుగా బట్టా విజయ్ గాంధీ, పూనెం రమేష్, వజ్జా జ్యోతిబసు, పాల్వంచ దుర్గ నామినేషన్ వేశారు.

## 'కాంగ్రెస్‌ను ఓడించండి'

సత్తుపల్లి, నవంబర్ 9 : రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి అనేక దశాబ్ధాలుగా తీవ్ర అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని మాదిగలు ఓడించాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండారు వీరబాబు అన్నారు. సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యకు అంబేద్కర్ యువజన సంఘం, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ, ఎంఆర్‌పీఎస్, టీఎంఆర్‌పీఎస్ గురువారం సత్తుపల్లిలో సండ్రకు సంపూర్ణ మద్ధతును ప్రకటించాయి. ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో రెండు ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ మాలలకు కేటాయించడాన్ని మాదిగలు గమనించాలన్నారు.



మణుగూరు టౌన్: పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న రేగా



కరకగూడెం: ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న రేగా దంపతులు



కరకగూడెం: నామినేషన్ వేసేందుకు నాయకులతో కలిసి వెళ్తున్న రేగా



బూర్గంపహాడ్: బీఆర్ఎస్‌లో చేరిన వారితో కామిరెడ్డి శ్రీలత

# సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందాం

## బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు

మణుగూరు టౌన్, నవంబర్ 9: సీఎం కేసీఆర్ నేతృత్వంలోని సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందామని బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని ముత్యాలమ్మ నగర్ పంచాయతీలో వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాల వారు గురువారం రాత్రి రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు. బీఆర్ఎస్ గెలుపునకు శ్రమించాలని కోరారు.

### టేకులచెరువులో 30 కుటుంబాలు చేరిక

బూర్గంపహాడ్, నవంబర్ 9ః మండలంలోని టేకులచెరువు గ్రామంలో 30 కుటుంబాల వారు గురువారం జడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆమె గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

### విస్తృత ప్రచారం

మణుగూరు టౌన్, నవంబర్ 9: రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకుడు వట్టం రాంబాబు గురువారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. నాయకులు నూకారపు రమేష్, పవన్ నాయక్, ఎన్ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కమలాపురం గ్రామంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కుర్రి నాగేశ్వరరావు, రాము, శ్రీనివాస్, రాంబాబు, సుదర్శన్, వీరన్న, వెంకటేశ్వర్లు, నర్సయ్య, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. గుమ్మల నాగేశ్వరరావు, వడ్లమాను రాము, మునిగెల నాగేశ్వరరావు, వేరుకొండ ప్రసాద్, రామ్‌ప్రసాద్, డేగల సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సారపాక, నవంబర్ 9ః సారపాకలోని ముత్యాలంపేట, మండలంలోని తాళ్లగొమ్మూరు, కోయగూడెం, ఇరవెండి, మోతే పట్టీనగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు-నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కామిరెడ్డి శ్రీలత, బిక్కసాని శ్రీనివాసరావు, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, వల్లూరిపల్లి వంశీకృష్ణ, కొనకంచి శ్రీనివాస్, తుపాకుల రవికుమార్, బెజ్జంకి కనకాచారి, గుల్‌మహ్మద్, బాలి శ్రీహరి, తిరుపతి ఏసోబు, చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, బానోత్ శ్రీను, కోటమర్తి వెంకటేశ్వర్లు, లక్ష్మణ్,పూర్ణ, సోము లక్ష్మిచైతన్యరెడ్డి పాల్గొన్నారు.



మణుగూరు టౌన్: ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మణుగూరు టౌన్: రేగా గెలవాలని ప్రత్యేక పూజలు చేస్తున్న అయ్యప్ప స్వాములు



సారపాక: ముత్యాలంపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు



సారపాక: బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు